
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక




ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి



పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి


సంపుటి: 3 | సంచిక: 126 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 3 జనవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# గ్రేటర్‌లో కాక రేపుతున్న "కాకా"లు!

## స్వపక్షంలోనే విపక్షాలు .. అధిష్టానాలకు మొదలైన తలనొప్పులు




**హైదరాబాద్, జనవరి 2, (నమస్తే ఉదయం):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలు ఇంకా కొన్ని నెలల దూరంలో ఉన్నా, ఇప్పటి నుంచే "కాకా"లు (కాబోయే కార్పోరేటర్లు) రెక్కలు కట్టుకుని మరీ సొంతంగా ఊహాగానాలు రేపుతున్నారు. బి ఫారం తనకే అంటూ ప్రచారం చేసుకుంటూ అనుచరులను దూరం కాకుండా జాగ్రత్త పడుతున్నారు. బి ఫారం తనకు రాదనే మాట అనుచరణ గణానికి తెలిస్తే వాళ్లు తన నుంచి దూరం అయిపోతారనే భయంతో "కాకా" లు అనుచరులను కాకా పడుతున్నారు. ఫిబ్రవరి 11న ప్రస్తుత కౌన్సిల్ పరిపాలనా కాలం ముగియనుండడంతో, ఏప్రిల్-మేలో ఎన్నికలు జరిగే అవకాశం ఉండే అవకాశం ఉంది. దీంతో పార్టీల్లో టిక్కెట్ల కోసం ఇప్పటికే గుసగుసలు మొదలయ్యాయి. స్వపక్షంలోనే విపక్షాలు పుట్టుకొచ్చి, అధిష్టానాలకు తలనొప్పి పెరిగిపోతోంది. పరస్పరం పలకరింపులతోనే ఒకరిపై ఒకరు ఫిర్యాదులతో ఆయా అధిష్ఠానాల చెవులు కొరుకుతున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీని 300 వార్డులకు విస్తరించి, చుట్టుపక్కల మున్సిపాలిటీలు విలీనం చేయడంతో పార్టీల లెక్కలు తారుమారయ్యాయి. ఒకప్పుడు 150 వార్డుల్లో బీఆర్ఎస్ 56, బీజేపీ 48 సీట్లు గెలిచి హవా చూపించాయి.ఇప్పుడు కొత్త డివిజన్ వార్డుల డిలిమిటేషన్‌తో అందరూ అయోమయంలో పడ్డారు. కాంగ్రెస్ అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి జోష్‌లో ఉండగా, బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం తమ బలమైన ఓటు బ్యాంకు ఉన్న ప్రాంతాలు వేరే ప్రాంతంలో కలిసిపోయాయి అంటూ మండిపడుతున్నాయి. మరి గ్రేటర్ మూడు కార్పొరేషన్లుగా విడిపోతే ఎలా అనే చర్చలు కూడా జోరుగా సాగుతున్నాయి. దీంతో "కాకా"లు మరింత గందరగోళంలో పడుతున్నారు.పార్టీల్లో అంతర్గత కలహాలు మరీ హాట్ టాపిక్ గా మారాయి.ముఖ్యంగా బీఆర్ఎస్‌లో టిక్కెట్ ఆశావాహులు "మాకు ఇవ్వకపోతే రెబెల్‌గా పోటీ చేస్తాం" అని బెదిరిస్తుంటే, అధిష్టానం డ్యామేజ్ కంట్రోల్‌లో చేయడంలో బిజీ బిజీగా ఉంది. కాంగ్రెస్‌లోనూ మేయర్ విజయలక్ష్మి లాంటి నేతలు జోష్ ఉన్నా, కొత్త వార్డుల్లో ఎవరికి టిక్కెట్ కేటాయిస్తారో అనే గొడవ మొదలైంది. బీజేపీలో అయితే "హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ చేస్తాం" అంటూ ప్రచారం మొదలుపెట్టినా, వార్డు మార్పులతో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. బిజెపి పార్టీ ఆశావాహులు ఓ ప్రక్క పార్టీలో కాక రేపుతున్నారు. ఏఐఎంఐఎం కూడా ఓల్డ్ సిటీలో తన బలం కాపాడుకోవడానికి రెడీ అవుతోంది. ఈ "కాకా"లు ఇంకా గుడ్లు పొదగనే లేవు కానీ, రెక్కలు విప్పి ఆకాశంలో ఎగురుతున్నట్టు భ్రమపడుతున్నారు! టిక్కెట్ రాకపోతే స్వతంత్రంగా ఎగరడం, పార్టీ మారడం ఇదంతా రాజకీయాల్లో సాధారణమే. కానీ అధిష్టానాలకు మాత్రం ఇది పెద్ద తలనొప్పి. ఎన్నికలు వచ్చేసరికి ఈ కాకలు నిజమైన కార్పొరేటర్లు అవుతారా? లేక రెక్కలు కాలి నేలమీద పడతాయా? అది కాలమే చెప్పాలి! మరి, మీరు ఏ పార్టీ "కాకా"ను ఎన్నుకుంటారు? అనేది మీకే విడిచిపెడుతూ, హైదరాబాద్ రాజకీయాలు ఇంకా ఎంత హీట్ పుట్టిస్తాయో తెలియాలంటే కొంతకాలం పాటు ఎదురు చూద్దాం.



# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, (నమస్తే ఉదయం):** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు తొలిదశ అంచనాలను మార్చి 31 నాటికి ఖరారు చేసి, ఆ వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మొదటిదశలో గండిపేట, హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్ల మేర పనులు చేపడతామని చెప్పారు. ఇప్పటికే ప్రాథమిక నివేదికను కేంద్రానికి సమర్పించామని.. వారు అడిగిన కొన్ని వివరణలకు సమాధానాలు పంపుతున్నామని తెలిపారు. సంక్రాంతిలోగా డీపీఆర్‌పై స్పష్టత వస్తుందని స్పష్టం చేశారు. అది సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తామన్నారు. మూసీ ప్రక్షాళనకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించిందని తెలిపారు. రక్షణశాఖకు చెందిన భూములిచ్చేందుకు కేంద్రం అంగీకరిచిందని పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో రూ.7 వేల కోట్లతో గోదావరి నుంచి 20 టీఎంసీలు హైదరాబాద్‌కు తరలిస్తామన్నారు. ఇందులో 15 టీఎంసీలతో ప్రజల దాహార్తి తీరుస్తామని.., మరో 5 టీఎంసీలను గండిపేటకు తరలిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, దీనిలో పునరుజ్జీవం అత్యంత కీలకమని సీఎం వివరించారు. మూసీ నిర్వాసితులకు అండగా ఉంటామన్నారు. వారికి బ్రహ్మాండమైన కాలనీలు కట్టించి, ఉద్యోగ, విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. శుక్రవారం శాసనసభలో మూసీ పరీవాహక ప్రాంతాల అభివృద్ధిపై అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి రేవంత్ సమాధానమిచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02 (నమస్తే ఉదయం):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకి జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ శుక్రవారం హైదరాబాద్ లో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈ నెలలోనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్!




**హైదరాబాద్, జనవరి 2, (నమస్తే ఉదయం):** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు ముహూర్తం సిద్ధమైంది. ఈ నెల 11 లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు మొదలు పెట్టాయి. తెలంగాణలో గడువు ముగిసిన 117 మున్సిపాల్టీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది. 10న తుది జాబితా వెలువరిస్తుంది. దాంతో 11వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఒకవేళ సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా కుదరకపోతే 20న విడుదల చేస్తారు. దీనికి అనుగుణంగా, మిగతా ప్రక్రియ సజావుగా సాగేలా పురపాలక పట్టణాభివృద్ధిశాఖ సిద్ధమవుతోంది.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్



### గన్ పార్క్ వద్ద ధర్నా..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు

### సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా

### స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం

**హైదరాబాద్, జనవరి 2, (నమస్తే ఉదయం):** శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు.

# ఘనంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి పుట్టినరోజు వేడుకలు






పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02(నమస్తే ఉదయం): జనగామ నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు జనగామ నియోజకవర్గం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ బ్లాక్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, మెడ శ్రీనివాస్, గాదేపాక రాంచందర్, బనుక సిద్దిరాజ్ యాదవ్, భాస్కర్, దుర్గేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాశ్ యాదవ్, నరేందర్, తాండ్ర ప్రవీణ్, చిన్న, రఘు, ప్రకాశ్,రాజు, వివిధ మండలాల నాయకులు, వివిధ గ్రామాల, వార్డుల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లి లో ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు.**

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను కొమురవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురవెల్లి కమాన్ దగ్గర నుండి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేశారు. అనంతరం వేద పాఠశాల పిల్లలకు, సఫాయి కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, పాక్స్ మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, కొమురవెల్లి మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 2(నమస్తే ఉదయం) మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, మల్కాజ్‌గిరి నియోజకవర్గం నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని ఆర్.కే.పురం ఫ్లైఓవర్‌కు సంబంధించి ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఆర్.కే.పురం ఆర్ఓబి ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ--అలైన్‌మెంట్ చేయాలని, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయే అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి వినతి పత్రం అందజేశారు.ఈ అంశంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, తక్షణమే

..మిగతా 2లో



## సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**శాంతి శ్రీనివాసరెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 02 ( నమస్తే ఉదయం ):- సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల డివిజన్ పరిధిలోని రెడ్డి ఎంక్లేవ్ లో రోడ్ నెంబర్ 8 లో జరుగుతున్న సీసీ రోడ్డు ,అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి తో పాటు డి ఈ ప్రశాంతి తో కలిసి వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు. నాణ్యతలో ఎలాంటి అవకతవకలు తావివ్వకుండా కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. పార్కు స్థలంలో కూడా అభివృద్ధి పరుచుట, ఆట వస్తువులను సకాలంలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడమని ఆమె తెలిపారు. రెడ్డి ఎంక్లేవ్ వాసులు తమ కాలనీని అభివృద్ధి పరచడంలో ముందు భాగంలో ఉన్నదని సంతోషం వ్యక్తం చేశారు. సంతృప్తి పడిన రెడ్డి ఎంక్లేవ్ కాలనీవాసులు కార్పొరేటర్ ను కాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దివాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి లతో పాటు కాలనీవాసులు యాదగిరి గౌడ్, లింగారెడ్డి, అరుణ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.




## అల్వాల్ సర్కిల్ పరిధిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు అండగా ఉంటాం: నిమ్మ అశోక్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) జనవరి 02 ( నమస్తే ఉదయం ):- సర్కిల్ పరిధిలో చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ మున్సిపల్ కార్యాలయం లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన భోగేశ్వర్ రావు ను అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు సర్కిల్ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి నారు. ఈ సందర్భంగా నిమ్మ అశోక్ రెడ్డి మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సీ ఐ యాదగిరి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, లడ్డు, దిడ్ల స్వామి, శ్రీనివాస్ గౌడ్, ఉదయ్ కుమార్, కేబుల్ శేఖర్, సంతోష్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్, యాదలయ్య, మధు, శకుంతల నాయుడు, భబిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## దట్టమైన పొగమంచు నేపథ్యంలో వాహనదారులకు పలు సూచనలు

**రాజమహేంద్ర నాయక్ డీసీపీ వెస్ట్ జోన్ జనగామ**

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02(నమస్తే ఉదయం): ఇటీవల వాతావరణంలో మార్పుల కారణంగా ఉదయం, రాత్రి వేళల్లో దట్టమైన పొగమంచు ఏర్పడుతోంది. దీనివల్ల రహదారులపై దృష్టి పరిధి తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ పోలీసుల తరఫున వాహనదారులకు రాజమహేంద్ర నాయక్ డీసీపీ వెస్ట్ జోన్ జనగామ శుక్రవారం ఈ క్రింది సూచనలు జారీ చేశారు.



**వాహనదారులకు ముఖ్య సూచనలు**

వేగం తగ్గించండి: పొగమంచు ఉన్నప్పుడు నెమ్మదిగా, నియంత్రిత వేగంతో వాహనం నడపాలి.

లో-బీమ్ హెడ్‌లైట్స్ ఉపయోగించండి: హై-బీమ్ వాడకండి; ఫాగ్ లైట్స్ ఉంటే తప్పక ఉపయోగించాలి.

సురక్షిత దూరం పాటించండి: ముందున్న వాహనానికి తగినంత గ్యాప్ ఉంచాలి.

సడన్ బ్రేకులు వేయవద్దు: క్రమంగా బ్రేక్ వేయాలి.

రహదారి మార్కింగ్స్‌ను గమనించండి:

సెంటర్ లైన్ / ఎడ్జ్ లైన్స్‌ను అనుసరించండి.

ద్వి చక్రాల వాహనదారులు: హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి. ప్రతిఫలించే దుస్తులు ధరించడం మంచిది.భారీ వాహనాలు అతి వేగం, ఓవర్‌టేకింగ్ నివారించాలి.ట్రాఫిక్ సిగ్నల్స్, పోలీసు సూచనలు తప్పక పాటించాలి.మొబైల్ ఫోన్ వినియోగం నిషేధం.అత్యవసరం కాకపోతే ప్రయాణం వాయిదా వేయండి.

**ప్రజలకు విజ్ఞప్తి**

పొగమంచు పరిస్థితుల్లో స్వీయ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా ప్రయాణించండి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని రాజమహేంద్ర నాయక్ డీసీపీ వెస్ట్ జోన్ తెలిపారు.



## జిల్లా అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గద్వాల జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2(నమస్తే ఉదయం) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,జోగులాంబ గద్వాల జిల్లా కార్యనిర్వాహసభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టర్ బి ఎమ్ సంతోష్ ని,జిల్లా ఎస్ పి శ్రీనివాస్ రావు ని జిల్లా అడిషనల్ కలెక్టర్ లు లక్ష్మీనారాయణ , నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛముతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అయ్యపురెడ్డి , తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులు జి రమేష్, కార్యనిర్వాహక సభ్యులు నల్లారెడ్డి,అక్బర్ బాషా,బండారి పాల్ సుధాకర్ మరియు మహేష్ నాయుడు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ భవిష్యత్తు కార్యక్రమాలను, వయోవృద్ధుల డే కేర్ సెంటర్ స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సామాజిక హితాన్ని కోరే అవగాహన సదస్సులు, రక్తదాన శిబిరాలు, విరివిగా నిర్వహించవలసిందిగా కలెక్టర్ గారు ఈ సందర్భంగా సభ్యులకు సూచించడం జరిగింది.




## ప్రైవేటు హాస్పిటల్స్‌లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2 (నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ లోని పలు ప్రైవేట్ ఆసుపత్రిలను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసూనా రాణి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సాయి హిమాన్ ఆసుపత్రిలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ - 2010 యాక్ట్ రిజిస్ట్రేషన్ చేసుకోకుండా, మాధవ్ కృష్ణ అనే వ్యక్తి ఈ హాస్పిటల్ ని నడుపుతున్నందువలన, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్పిటల్ ని సీజ్ చేశారు. అలాగే మౌనిక ఆసుపత్రిలో ఈసీజీ, ఎక్స-రే, మిషన్లు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా వాడుతున్నందు వల్ల, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ సక్రమంగా లేనందువల్ల డైరెక్టర్ మురళి శ్రీనివాస్ కి షో కాజ్ నోటీసు అందించారు. బాలాజీ హాస్పిటల్లో ఈసీజీ, ఎక్స -రే మిషన్లు రిజిస్ట్రేషన్ లేకుండా వాడుతున్నందువల్ల, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ సక్రమంగా లేనందువల్ల, హాస్పిటల్ రికార్డ్స్ నిర్వహణ సక్రమంగా లేనందువలన హాస్పిటల్ డైరెక్టర్ కి షో కాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ. డెమో కే మధుసూదన్ రెడ్డి,నరసయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్, వినయ్, ఎస్ ఐ నాగ శేఖర్ రెడ్డి, ఆర్ఐ సర్దార్ మియా, తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి మహోత్సవ కార్యక్రమానికి విరాళాలు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి2(నమస్తే ఉదయం)శ్రీ కృష్ణ కాలచక్రం 88వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని సంబరాల స్థలంలో శ్రీ వైష్ణవ అయుత చండీ అతిరుద్రం శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ నేతృత్వంలో మహాయాగం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణకాల చక్రం మహాయాగాన్ని శుక్రవారం శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి మేకలసోంపల్లి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, బిజ్వారం సత్యారెడ్డి, తిమ్మారెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా విశవిశ్వశాంతి మహోత్సవ కార్యక్రమానికి శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి రూ.1,00,000 శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ కి అందజేశారు.



## వైభవంగా కొనసాగుతున్న విశ్వశాంతి మహోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి2(నమస్తే ఉదయం)లోక కళ్యాణం కొరకు తలపెట్టిన శ్రీ వైష్ణవ అయుత చండీ అతిరుద్రం శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ నేతృత్వంలో గద్వాల పట్టణంలో నిర్వహిస్తున్న 88వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అష్టలక్ష్మి చండీ హోమాలు, సాయంత్రం అమ్మవారికి లక్షగాజుల అర్చన, లక్ష పుష్పార్చన, లక్ష కుంకుమార్చనలు జరిగాయి. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు భక్తులు వచ్చి హోమంలో పాల్గొంటున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని దర్శనం చేసుకుని వెళుతున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లను చేశామని పెర్కొన్నారు. మహాయాగం సందర్భంగా విద్యుత్ కాంతు లతో ఏర్పాటు చేసిన దేవుళ్ల చిత్ర పటాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## ఉప్పల్ జోనల్ పరిధిలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం మార్గం చూపాలి: అశోక్ కుమార్ గౌడ్

**ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కలిసిన టిడిపి నాయకులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ జోన్ ) జనవరి 02 ( నమస్తే ఉదయం ):- ఉప్పల్ జోనల్ పరిధిలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి కంది కంటి శ్రీధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కొత్తగా ఏర్పాటు చేసిన ఉప్పల్ జోనల్ కు కమిషనర్ గా కొత్తగా వచ్చిన రాధిక గుప్తా ను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ లు సంయుక్తంగా కలసి పుష్పగుచ్చాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జోనల్ కమీషనర్ రాధిక గుప్తాను శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జోనల్ పరిధిలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం మార్గం చూపాలని జోనల్ కమిషనర్ కు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్ గడ్డమిధి రాములు యాదవ్, టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శివానంద్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్, సీనియర్ నేతలు డా అశోక్, వేణు, గొట్టిపాటి వెంకటేశ్వరావు, గోబేరు రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణ న్ కి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా ఇండ్లు, దుకాణాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్న ఆర్.కే.పురం ఆఫీసర్స్ కాలనీ వాసులు, అలాగే పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఇటీవల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి, తమ నివాసాలకు ఎలాంటి నష్టం కలగకుండా ఫ్లైఓవర్‌ను రీ--డిజైన్ చేయాలని విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ సమస్యను వెంటనే ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వినతిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పూర్తిస్థాయి సర్వే నిర్వహించి ఇండ్లు, దుకాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫ్లైఓవర్ డిజైన్ పూర్తిగా ప్రజల ప్రయోజనాలను ద ృష్టిలో పెట్టుకొని రూపొందించాలని సూచించారు. అదేవిధంగా, ఆర్.కే.పురం ఆర్మీ స్కూల్ నుండి మిలిటరీ హాస్పిటల్ సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డును వెడల్పు చేసి ఫ్లైఓవర్‌ను పొడిగించే అంశాన్ని అన్ని కోణాల్లో సవివరంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దీరెకాలిక ప్రయోజనం కలిగేలా, ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయే నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందేలా పూర్తి స్థాయిలో క ృషి చేస్తానని, అలాగే అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకునేలా తన వంతు ప్రయత్నం కొనసాగిస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ లో మర్యాదపూర్వకంగా కలిసి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వల్లబ్ నగర్ బేగంపేట్ నుండి అల్వాల్ మండలం లోకి మార్చాలని విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూల వ్యక్తం చేశారు.



## నూతన ఉత్సాహంతో టిడిపిని మరింత బలోపేతం చేయాలి

**అశోక్ కుమార్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఎస్ రావు నగర్ డివిజన్ ) జనవరి 02 ( నమస్తే ఉదయం ):- నూతన సంవత్సరంలో ప్రతి కార్యకర్త నూతన ఉత్తేజంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీని లోపేతం చేయాలని మేడ్చల్ జిల్లా కన్వీనర్ కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ను వారి నివాసంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ టిడిపి నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందికంటి అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి కార్యకర్త నూతన ఉత్తేజంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. కొత్త సంవత్సరం అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురు ఆరోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుని వేడుకుంటున్నాను అని చెప్పారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, మాజీ కౌన్సిలర్ గడ్డమిధి రాములు యాదవ్, టి యన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శివానంద్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు టిక్కా ప్రకాష్, సీనియర్ నేతలు గొట్టిపాటి వెంకటేశ్వరావు, గోబేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి... పెరుగుతున్న మహిళల ఆర్థిక ప్రగతి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02(నమస్తే ఉదయం): మహిళలకు అనువైన, ఆర్థిక ఎదుగుదల కి ఇందిరా మహిళా శక్తి పథకం ఎంత గానో దోహద పడుతుందని దీనితో మహిళలు వ్యాపారవేత్త లుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాళ్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు బ్యాంకు లింకేజీ ద్వారా, స్త్రీనిధి నుండి పొందిన రుణాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను



వనిత టి స్టాల్ దగ్గర జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

అమలు చేస్తోందని, వాటిని పూర్తిగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాల ద్వారా నిరంతర ఆదాయం పొందుతూ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా, స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార నిర్వహణలో నైపుణ్యాలు పెంపొందించుకొని, నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు స్వావలంబన దిశగా ముందడుగు వేయడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో రూ. 1.20 లక్షల పెట్టుబడితో జై సాయి వర్ధన్ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు వి. శృతి, అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 1.25 లక్షల పెట్టుబడితో వారాహి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు గజవెల్లి శశిరేఖ ప్రతాప్ లచే వనిత టీ స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాళ్ల ద్వారా ఆయా మహిళలకు నిరంతర ఉపాధి కలగడంతో పాటు ఇతర స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదర్శంగా నిలువనున్నారు. ఈ కార్యక్రమంలో జ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీట్ బెల్ట్ ధరించని వారికీ గులాబీ పువ్వు ఇస్తున్న ఎఎంవిఐ

## వినూత్నంగా సీట్ బెల్ట్ ధరించని వారికి గులాబీ పూలు ఇచ్చిన ఆర్టిఓ అధికారులు

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 02(నమస్తే ఉదయం): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు (జనవరి 01 నుండి జనవరి 31) లలో భాగంగా జనగామ జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో వాహనదారులకు సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం శుక్రవారం జనగామ చౌరస్తా లో వినూత్నంగా సీట్ బెల్ట్ ధరించని వారికి గులాబీ పూలు ఇచ్చి వాహనదారులు సీట్ బెల్ట్ ధరించమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ సమద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 2 ( నమస్తే ఉదయం)నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణను గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, మండలాధ్యక్షుడు ఉరుకుందు, నాయకులు యుగంధర్ గౌడ్, తదితరు లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## తహసీల్దార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



అయిజ, జనవరి 2 (నమస్తే ఉదయం) నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకుని శుక్రవారం అయిజ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతికి కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనగా గెలుపొందిన ఆయా గ్రామాల సర్పంచులు తహసీల్దార్ జ్యోతిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అయిజ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటి మెంబర్ సులోచన, అయిజ మండల పరిధిలోని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు తహసీల్దార్ జ్యోతికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## నీలం మధుకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన గుండ్ల మహేందర్ రెడ్డి

పటాన్ చెరు, జనవరి 2 (నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ సమన్వయకర్త నీలం మధు ముదిరాజ్ ని బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బొల్లారం 272 లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి చిట్కుల్ గ్రామంలోని మెదక్ పార్లమెంటరీ సమన్వయకర్త నీలం మధు ముదిరాజ్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## ముగ్గులు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు

శేరిలింగంపల్లి : జనవరి, (నమస్తే ఉదయం) ముగ్గులు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. సంక్రాతి పండుగను పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయతోపాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శుక్రవారం బెల్ టౌన్ షిప్ లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తారానగర్ లోని విద్యానికేతన్ పాఠశాలలో పోటీలు నిర్వహించారు. మహిళ ఉపాధ్యాయులు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి



ముగ్గుల పోటీ పాల్గొన్న విజేతలకు బహుమతు అందిస్తున్న నిర్వహకులు.

సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత ఆరోగ్యం అలంకరణల మేళవింపే ముగ్గులన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయ పడ్డారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తి చేశారు. నేటి తరం మహిళలలో మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కొనసాగించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయని ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుందని ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు సైతం అంటున్నారని వివరించారు. కావున ప్రతి మహిళ ప్రత్యేకించి ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారన్నారు. పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రమ్యలు న్యాయనిర్ణతలుగా వ్యవహరించారు. పోటీలలో 60 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యాపకురాళ్ళు కనకదుర్గ, వందన, ప్రజ్వల, జ్యోతిర్మయి స్కూల్ కరస్పాండెంట్ శ్రీ రామాచారి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలను చించడం ప్రజాస్వామ్యంపై దాడే: ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 2 (నమస్తే ఉదయం): పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ న్యూ ఇయర్ ఫ్లెక్సీలను చించివేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్ ప్రాంతాలు మరియు జాతీయ రహదారుల వెంట ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఫ్లెక్సీలను అర్ధరాత్రి చించివేయడం ప్రజాస్వామ్యంపై దాడిలో భాగం అని పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఖండించారు. బిఆర్ఎస్ ఫ్లెక్సీలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం దురుద్దేశమని, మాజీ మంత్రి హరీశ్ రావు ఉన్న ఫ్లెక్సీలపై దాడి యత్నం అసహ్యకరమని అన్నారు. బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన కొల్లూరు ఎస్ ఐ రమేష్



పటాన్ చెరు, జనవరి 2 (నమస్తే ఉదయం): కేసు నుంచి తప్పించేందుకు ఓవ్యక్తి నుండి లంచం తీసుకుంటూ ఉండగా కొల్లూరు ఎస్ ఐ రమేష్ ను ఎసిబి అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధి కొల్లూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ దాడులు చేసింది. ఈ దాడిలో ఎస్ ఐ రమేష్ రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. 2025 అక్టోబర్ 17 న పీడీఎస్ రైస్ ను తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. ఆకేసు నుంచి తప్పిస్తామని లారీ ఓనర్ ను లంచం అడిగిన కొల్లూర్ ఎస్ ఐ రమేష్ ఇప్పటికే రూ ఐదు వేల రూపాయలు తీసుకున్నాడు. మరో 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించిన లారీ ఓనర్ పోలీస్ స్టేషన్ లో రూ. 20 వేలు లంచం ఇస్తూ ఉండగా నేరుగా ఏసీబీ అధికారులకు ఎస్ఐ రమేష్ దొరికిపోయాడు. ఇదిలా ఉండగా త్వరలో జరగనున్న బదిలీ లిస్ట్ లో ఉన్న ఎస్ఐ రమేష్ ఇలా దొరికిపోవడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో రమేష్ కు సంబంధించిన ఆస్తులపై పూర్తి విచారణ జరపాలని ఏసీబీ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.

## జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యపై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు, జనవరి 2 (నమస్తే ఉదయం): జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్య పై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ టి యు డబ్ల్యు జె హెచ్ 143 చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం పోరాటం చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వివరించారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని వివరించారు. . ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని, ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై శాసనసభలో చర్చించి ప్రభుత్వానికి తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని టీయూడబ్ల్యూజే నాయకులు కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. జర్నలిస్టల అక్రిడేషన్ కార్డులపై కొత విధిస్తూ జారీ అయిన జీవో 252 ను సవరించి, జర్నలిస్టలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోటీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీను, కిశోర్,మన్నె కుమార్, ప్రేమ్ కుమార్,మదన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

## బొల్లారం పోలీస్ స్టేషన్ రద్దు చేయవద్దంటూ 272 డివిజన్ బిఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయింపు



పటాన్ చెరు, జనవరి 2 (నమస్తే ఉదయం): దశాబ్దాల కాలం పాటు సేవలు అందించిన బొల్లారం పోలీస్ స్టేషన్ ను ఎత్తివేసి అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ జడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పైబడిన చరిత్ర ఉన్న బొల్లారం పోలీస్ స్టేషన్ తొలగించడం అన్యాయమన్నారు. డివిజన్ పరిధిలో సుమారు 25 కాలనీలు, సుమారు లక్ష జనాభా, ఇంచుమించు 350 పరిశ్రమలు ఉన్న బొల్లారానికి ప్రభుత్వం నిర్ణయం కారణంగా రక్షణ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. పోలీస్ సేవలకు సంబంధించిన ప్రతి విషయానికి ప్రస్తుతం అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ కు పరుగులు తీయాల్సిన పరిస్థితిని కలిగిందని, దూరంగా భారం కూడా అవుతుందని ఆయన చెప్పారు. డివిజన్ పరిధిలో 80 శాతానికి పైగా వలస కుటుంబాల వారు నివాసం ఉంటున్నారని, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు అధికంగా ఉండడం వల్ల వారికి పోలీసుల రక్షణ అవసరమని అలాంటి స్థితిలో పోలీసు స్టేషన్ రద్దు చేయడం వల్ల వారికి రక్షణ కరువు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సమస్య తీవ్రతను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఐడిఏ బొల్లారంలో పోలీస్ స్టేషన్ ను యధాతధంగా కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ లు, మాజీ ఎంపిటీసీలు, మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఇ శ్రీరామ్ మోహన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు





రాజేంద్రనగర్, జనవరి 2(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ లో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శుక్రవారం రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఇ శ్రీరామ్ మోహన్, డి ఈ (టెక్నికల్) ఎం శివ శంకర్, రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డి ఈ పి రత్నాకర్ రావు ను కలిసి నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంఘం నాయకుడు, ఎస్ ఎల్ ఐ యాదయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులు అధికారులకు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సాహెబ్ నగర్ జడ్పీహెచ్ఎస్‌లో వేస్ట్ టువెల్త్ సైన్స్ ఫెయిర్

హయత్ నగర్, జనవరి 2(నమస్తే ఉదయం) హయత్ నగర్ మండలంలోని సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట టువెల్త్ సైన్స్ ఫెయిర్ లో 30 పాఠశాల విద్యార్థులు చే ప్రదర్శించిన ప్రదర్శనలతో కార్యక్రమం విజయవంతం చేశారు . ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ వి దినేష్ మాట్లాడుతూ... ప్రస్తుత వాతావరణం లో ప్లాస్టిక్ వల్ల కాగితాల వల్ల ఎలక్ట్రానిక్ వేస్ట్, ఉడెన్ వెస్ట్ వల్ల పర్యావరణం ఎంత కాలుష్యం అవుతుందో విద్యార్థులకు వివరించి మరి చిన్నారులు వీటి నుంచి ఆదాయా వనరులుగా ఎలా మార్చుకోవాలో వారి ప్రదర్శనల ద్వారా తెలియజేసినందుకు అభినందించారు . ఈ



కార్యక్రమంలో హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాసులు , అబ్దుల్లాపూర్మెట్ మండల ఎంఈఓ జగదీష్ , హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా తో పాటు తెలంగాణ రాష్ట్ర




నేషనల్ గ్రీన్ కాప్స్ కోఆర్డినేటర్ రాధిక ,జిల్లా సైన్స్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



## అడిషనల్ డీసీపీ హనుమంతరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గాదె శివ చౌదరి

కూకట్ పల్లి, జనవరి 3 (నమస్తే ఉదయం) నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారంఅడిషనల్ డీసీపీ హనుమంతరావు ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే శివ చౌదరి, మిత్ర బృందం తో కలిసి అడిషనల్ డిసిపి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




## సీఐ వెంకట సుబ్బారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, జనవరి 3 (నమస్తే ఉదయం) నూతన సంవత్సర శుభ సందర్భంగా రామకృష్ణ వెలోరే అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి శుక్రవారం కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని, డిఐ కొండలరావు, ఎస్సైలు రామకృష్ణ , చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రజలకు ఎలాంటి సమస్య అయినా పరిష్కరించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సహకరిస్తూ ఉంటానని అన్నారు. రామకృష్ణ వెలోరే అసోసియేషన్ అధ్యక్షుడు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరిస్తూ ఉంటున్న పోలీసు అధికారులకు పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, రమేష్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో ప్రజలందరూ నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలి

### ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, జనవరి 3 (నమస్తే ఉదయం) 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ని ఖైత్లాపూర్ లోని వారి నివాసంలో కూకట్ పల్లి నియోజకవర్గం డివిజన్ ల నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంత సుఖ సంతోషాలతో ఉండాలని, పార్టీ పటిష్టతకు మరింత పాటు పడాలని సూచించారు. ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు, ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనసూర్తిగా ఆకాంక్షిస్తున్నారన్నారు. భవిష్యత్ కోసం కష్టపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సరికొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలో జోష్ తో ముందుకు సాగాలని ఆశీస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి అందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశాల్ సుధాం, సుంకన్న, విఠల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు ప్రకాష్ ముదిరాజ్, అరుణ్ గౌడ్, జమీల్, కనకయ్య, రాము, మహేష్ గౌడ్, శేఖర్ గజానంద్, శివ జిల్లా, బాల, నరసింహా యాదవ్, సప్పిడి భాస్కర్, నాగేందర్, అంజి రెడ్డి, జిబిన్, బాలయ్య, శ్రీనివాస రెడ్డి, ఆది రెడ్డి, చోట మొయిజ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 3 (నమస్తే ఉదయం) నూతన సంవత్సరం (2026) సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని వారి కార్యాలయంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సలీం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




సూర్య రేఖ దిన పత్రిక 2026వ సంవత్సర క్యాలెండర్‌ను ఆ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఎం ప్రేమ్ రాజ్‌తో కలిసి ఆవిష్కరిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డి

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సూర్య రేఖ పత్రిక యాజమాన్యం

### మేకల దామోదర్ రెడ్డి

బుద్వేల్, జనవరి 2 (నమస్తే ఉదయం): ప్రభుత్వానికి... ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య రేఖ దినపత్రిక యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తున్నదని రాజేంద్రనగర్ సర్కిల్ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీ యూ డబ్ల్యూ జె) అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి అన్నారు. సూర్య రేఖ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఎం ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026వ సంవత్సర క్యాలెండర్ ను శివరాంపల్లి లో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మేకల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం వార్తల సేకరణలో చురుకుగా పాల్గొంటూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి సూర్య రేఖ దినపత్రిక లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు కృషి చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూములను కాపాడటం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సూర్య రేఖ దినపత్రిక యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆ పత్రిక దినదినం అభివృద్ధి చెంది అనేకమందికి ఉపయోగ పడే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. సూర్య రేఖ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ ఎం ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ... తమ దినపత్రిక కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామన్నారు.



## అడిషనల్ డీసీపీ హనుమంతరావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గాదె శివ చౌదరి

కూకట్ పల్లి, జనవరి 3 (నమస్తే ఉదయం) నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం అడిషనల్ డీసీపీ హనుమంతరావు ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదే శివ చౌదరి, మిత్ర బృందం తో కలిసి అడిషనల్ డిసిపి కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## విధి నిర్వహణ గాయపడిన హెూం గార్డ్‌ను పరామర్శించిన సైబరాబాద్ సీపీ



శేరిలింగంపల్లి : జనవరి 2, (నమస్తే ఉదయం) ట్రాఫిక్ విధుల్లో గాయపడ్డ మదాపూర్ ట్రాఫిక్ హెూమ్ గార్డు ఎండీ నయీముద్దీన్ ని సైబరాబాద్ పోలీసు కమీషనర్ డాక్టర్ యం. రమేష్ పరామర్శించారు. హైటెక్ సిటీ మెడికవర్ అసుపత్రిలో ఎండీ. నయీముద్దీన్ చికిత్స పొందుతున్నారు. డిశంబర్ 30 రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి కారుతో హెూం గార్డ్ ఢీ కొట్టి అనంతరం కారుని విడచి పారిపోయాడు. ఈ ప్రమాదంలో హెూం గార్డు నయుముద్దీన్ కాలు విరిగింది. గాయపడిన హెూంగార్డుని మెడికవర్ అసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన హెూం గార్డుని పరామర్శించిన సీపీ వైద్య సేవకు అయ్యే ఖర్చు బాధ్యత పోలీస్ డిపార్ట్ మెంట్ బరిస్తుందని కుటుంబ సభ్యులకు సీపీ భరోసానిచ్చారు. సీపీ వెంట మాదాపూర్ డీసీపీ రితిరాజ్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎ. శ్రీధర్ కుమార్ తదితరు ఉన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733